TIMES OF VARTHA (27-08-2025)1_times of varha main (13-2).qxd 8/27/2025 7:22 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు


తెలంగాణ బుధవారం, 27 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 28 పేజీలు 08 వెల : 6/-


# స్థానిక సమరంపై కసరత్తు

- తుది ఓటర్ల జాబితా నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల సంఘం
- రేపటిలోగా పంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల జాబితా
- సెప్టెంబర్ 2న తుది ఓటర్ల జాబితా
- 29, 30తేదీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు
- 30న అభ్యంతరాల స్వీకరణ.. 31న తుది జాబితా ప్రచురణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యాసాధ్యాలపై ఓవైపు రాష్ట్ర సర్కారు న్యాయకోవిదులతో సమాలోచనలు జరుపుతుండగా.. మరోవైపు హైకోర్టు విధించిన సెప్టెంబర్ 30 గడువు ముంచుకొస్తున్న నేపథ్యం లో రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు ముమ్మరం చేసింది. పంచాయతీ ఎన్నికల నిర్వ హణ కోసం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, తుది ఓటర్ల జాబితా నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమి షనర్ రాణి కుముదిని మంగళవారం విడుదల చేశారు. నోటిఫికేషన్‌కు అనుగుణంగా నడుచుకో వాలని హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరిలకు మినహా అన్ని జిల్లాల అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. అన్ని పంచాయతీల్లోనూ, మండల పరిషత్ కార్యాలయాల్లోనూ గ్రామపంచాయతీ, వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాను తయారు చేసి ఈ నెల 28లోగా ప్రదర్శించాలని పంచా యతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదే శించింది. ఈ నెల 29న రాజకీయ పార్టీల ప్రతిని ధులతో జిల్లాస్థాయి ఎన్నికల అధికారు లు సంయుక్త సమావేశాన్ని, 30వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండలస్థాయి సమావే శాన్ని ఎంపీ డీఓలు నిర్వహించను న్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను 28 నుంచి 30 వతేదీ వరకు ఎన్నికల అధికారులు స్వీకరించను న్నారు. ఈ నెల 31వరకు అభ్యంతరాలను డీపీఓ పరిశీలిం చనున్నారు. ఆ తర్వాత సెప్టెంబర్ రెండో తేదీన గ్రామపంచాయతీ, వార్డుల వారీగా తుది ఓటర్ల జాబితాను ఆయా జిల్లాల పంచాయతీ అధికారులు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ పాలకమండళ్ల పదవీకాలం గతేడాది జనవరి 31తో ముగిసింది. గడువు ముగిసి ఏడాదిన్నర దాటినా ఎన్నికలు నిర్వహించట్లేదని పలువురు హైకోర్టును ఆశ్రయిం చగా.. స్థానిక ఎన్నికలను సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని హైకోర్టు రాష్ట్ర సర్కారును ఆదేశించిన విషయం విదితమే. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును అసెంబ్లీ ఆమోదం పొం దింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఆ బిల్లును పంపింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ఎటూ తేల్చకుండా దాన్ని పక్కన పడేసింది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలంటూ గవర్నర్‌కు రాష్ట్ర సర్కారు ప్రతిపాదించగా.. న్యాయ సలహా పేరుతో కేంద్ర న్యాయశాఖకు పంపిం చారు. ఇప్పటి వరకూ దానిపై ఎటూ తేల్చలేదు. ఆ బిల్లును ఆమోదించాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా బ్లాక్‌లోని భాగస్వామ్య పక్షాలు దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఆందోళనలు చేపట్టిన విషయం విదితమే. అయినా, కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదు. మరోవైపు బీసీ రిజర్వేషన్ కోటాలో 10 శాతం మంది ముస్లింలను చేర్చారని ఆరోపిస్తూ బీజేపీ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నది. రిజర్వేషన్ల కోటా పరిమితి మించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమనే వాదనను ఆ పార్టీ తెరపైకి తీసుకొచ్చింది. బీజేపీ వాదన సహేతుకం కాదం టూ బీసీ సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు వాదిస్తున్నాయి. దేశ జనాభాలో రెండూ మూడు శాతానికి మించి లేని అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి నప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు బీజేపీ నేతలకు ఎందుకని ఆయా పార్టీలు బాహాటంగానే ప్రశ్నిస్తు న్నాయి. దీనిపై రాజకీయ రచ్చ నడుస్తుండగా.. మరోవైపు హైకోర్టు ఇచ్చిన గడువు ముంచుకొస్తు న్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర సర్కారు న్యాయ నిపుణులతో సంప్రదింపులు చేస్తున్నది. ఒకవేళ అమలు సాధ్యం కాని పక్షంలో బీజేపీ బీసీ రిజర్వే షన్లను అడ్డుకుంటున్నదని చెబుతూ.. జిల్లా/మండ లాల వారీగా బీసీ అభ్యర్థులకు 42 శాతం సీట్లను కేటాయించే ఆలోచనలో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ నెల 30 నుంచి మూడు రోజులపాటు జరిగే అసెంబ్లీ సమా వేశాల్లో కాళేశ్వర ప్రాజెక్టు నివేదికపైనా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపైనే ప్రధాన చర్చ జరిగే అవకాశముంది.




## శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు "టైమ్స్ ఆఫ్ వార్త" వినాయక చవితి శుభాకాంక్షలు

### సెలవు

వినాయక చవితి సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ వార్త' కార్యాలయానికి బుధవారం సెలవు. గురువారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం

ఎడిటర్ : మంఖాల దాసు

## రూ. 33 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేస్తాం

మంత్రి తుమ్మల

8లో..

# కార్పొరేటర్‌లా కేంద్ర మంత్రి బండి..

### కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిజెపి నాయకుడు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్పొరేటర్‌లా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. ఓట్ చోర్ గద్దీ చోడ్ పేరిట ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపడితే, దానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎంపి చామల మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఓట్ల చోరీ ఎలా జరిగిందో రాహుల్ గాంధీ చాలా స్పష్టంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని ఆయన తెలిపారు. ఒకే ఇంటిపై వంద ఓట్లు ఉన్నాయని, ఒకే పబ్బుపై 78 ఓట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని, ప్రస్తుతం బీహార్‌లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇతర నాయకులూ పాదయాత్ర చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిపై పార్లమెంటులో చర్చ జరగాలని తాము డిమాండ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే దొంగ ఓట్ల వ్యవహారం బయట పడుతుందన్న భయంతో చర్చ చేపట్టడం లేదని ఆయన విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ విలేకరుల సమావేశం నిర్వహించి రాజకీయాలు మాట్లాడారని, జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా దాట వేశారని ఆయన విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఓట్ల చోరీ గురించి మాట్లాడకుండా కేవలం కరీంనగర్‌లోని స్థానిక సమస్యల గురించి మాట్లాడుతున్నారని ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.



# 30 నుంచి అసెంబ్లీ..



- కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక మీద చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42 శాతంపై చర్చించనున్న మంత్రివర్గం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరగనున్నాయి. శాసనసభతోపాటు శాసనమండలి సమావేశాలు 30న ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతాయి. ఉభయ సభల నిర్వహణకు రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంతో శాసనసభ కార్యదర్శి వి.నర్సింహాచార్యులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, అదే రోజు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా జరుగుతుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం ఒంటి గంటకు శాసనసభలోని కమిటీ హాల్‌లో క్యాబినెట్ భేటీ ప్రారంభమవుతుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్ల కేటాయింపు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించనున్నారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో.. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రవేశపెట్టి చర్చించనున్నారు. ఈ చర్చలో వివిధ పార్టీల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిశీలించి తదుపరి అడుగు వేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ సమావేశాల్లోనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కూడా జరగనుంది. 2023 డిసెంబరులో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగలేదు. స్పీకర్ లేని సమయంలో ప్యానెల్ స్పీకర్ల ఆధ్వర్యంలోనే శాసనసభ నడుస్తోంది. అయితే ఇటీవల డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్‌ను డిప్యూటీ స్పీకర్ పదవికి ఎంపిక చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# సుంకాల మోత..

**న్యూఢిల్లీ:** భారతీయ ఉత్పత్తులపై అమెరికా అదనంగా విధించిన 25 శాతం సుంకం ఆగస్టు 27 నుంచి అమలులోకి వస్తున్నది. ఈ మేరకు అమెరికా ఓ ముసాయిదా నో టీసు జారీ చేసింది. దీని ప్రభావం భారతదేశం అమెరికాకు చేసే 48 బిలియన్ అమెరికా డాలర్ల ఎగుమతులపై పడుతుంది. అ మెరికా మార్కెట్‌లో ప్రవేశించే భారతీయ వస్తువులపై సుంకం మొత్తం మీద ఇప్పుడు 50శాతంగా ఉంటుంది. రష్యా నుంచి చ మురు, సైనిక పరికరాలు కొనుగోలు చేసినందుకు జరిమానాగా అమెరికా ఆగస్టు 7న భారతీయ ఉ త్పత్తులపై 25 శాతం సుం కాన్ని విధించింది. ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. పెంచిన సుంకాలు 2025 ఆగ స్టు 27 మధ్యాహ్నం 12.01 గంటల నుంచి అమలులోకి వస్తాయని అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ పే ర్కొంది. అధిక సుంకాన్ని చెల్లించాల్సిన ఉ త్పత్తులలో వస్త్రాలు, దుస్తులు, రత్నాలు, ఆభరణాలు, రొయ్యలు, తోలు ఉత్పత్తులు, పాదరక్షలు, జంతు ఉత్పత్తులు, రసాయనాలు, విద్యుత్, యంత్రాలు ఉన్నాయి. ఫార్మా, ఇంధన ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులకు ఈ అదనపు సుంకం వర్తించదు. భారతదేశంతో పాటు బ్రెజిల్ పై అమెరికా 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతులపై దాదాపు 48.2 బిలియన్ డాలర్ల అదనపు సుంకాలు చెల్లించాల్సివస్తుందని వాణిజ్య మంత్రిత్వశాఖ పేర్కొంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగించేలా వత్తిడి తెచ్చేందుకే అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ భారతదేశంపై ఆంక్షలు విధించారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఈ నెలారంభంలో పేర్కొన్నారు. కాగా, రష్యా చమురును తిరిగి అమ్మడం ద్వారా భారతదేశం ఆర్థికంగా లాభపడిందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఆరోపించారు. అమెరికా చర్యను ఆగస్టు 6నే భారతదేశం గర్హించింది. అది అన్యాయం, అసమంజసం అని పేర్కొంది. కొత్త లెవీ తర్వాత తక్కువ సుంకాల కారణంగా భారతదేశ పోటీదారులు మయన్మార్, థాయిలాండ్, కంబోడియా, బంగ్లాదేశ్, ఇండోనేషియా, చైనా, శ్రీలంక మలేషియా, ఫిలిఫైన్స్, వియత్నాం అమెరికా మార్కెట్ లో మెరుగైన స్థానంలో ఉంటారు. 2021-22 తర్వాత అమెరికా భారతదేశానికి అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిచింది. 2024-25లో ద్వైపాక్షక వాణిజ్యం 131.8 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా డేటా ప్రకారం భారతదేశ ఎగుమతులు 91.2 బిలియన్ అమెరికా డాలర్లు. 50శాతం సుంకం వల్ల తీవ్రంగా ప్రభావం పడేది వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, రొయ్యల ఎగుమతుల పైనే. అమెరికా భారీ సుంకాల కారణంగా భారతీయ పరిశ్రమలకు ఇబ్బందులు తప్పకపోవచ్చు.



since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
27-08-2025


## ఎడపల్లిలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పర్యావరణ పరిరక్షణలో భాగంగా, ఎడపల్లి మండల కేంద్రంలో స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు, వ్యవస్థాపకులు పెటిక రాజలింగం పేర్కొన్నారు.ఈ కార్యక్రమం గత 13 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు.ఆ సంఘం అధ్యక్షుడు పి.రాజలింగం తెలిపిన వివరాల ప్రకారం,మండలంలోని ప్రాథమిక సహకార సంఘం వద్ద నేడు ఉదయం 8గంటలకు సుమారు 350 మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రజలు పీఓపీతో తయారు చేసిన విగ్రహాలను కాకుండా,పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.స్థానిక ఉద్యోగుల సంఘం కేవలం ఈ కార్యక్రమమే కాకుండా అనేక ఇతర సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోందని రాజలింగం తెలిపారు.ఈ విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎస్. గంగాధర్, గంగారెడ్డి, కళాశంకర్, మెర్సీ, నరసింహరాజు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొననున్నారు.

## 'పర్యావరణ పరిరక్షణకు రెవెన్యూ ఉద్యోగుల కృషి'

**అధ్యక్షుడు రమణ్ రెడ్డి నేతృత్వంలో**

**16 ఏళ్లుగా మట్టి వినాయకుల పంపిణీ**

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతులమీదుగా అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పదహారు సంవత్సరాలుగా మట్టి వినాయకులను జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తున్నారు. పీ వో పీ వినాయకులు, రంగు రంగుల వినాయకులను మత్రమే ఎంపిక చేసిన తరుణంలోమట్టి వినాయకులను కూడా రంగు రంగులుగా ఎంతో అందంగా ఉన్నావని తెలియజేస్తూ తమ వంతుగా మట్టి వినాయకుల ద్వారా ప్రజలను జాగృతం చేసింది వీరే. ' హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్' ఈ పేరు బహుశా ఎప్పుడో ఒక సారి ఏదో ఒక చోట వినే ఉంటారు. ఈ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్. రమణ్ రెడ్డి.. కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు కలిసి ఈ సంస్థను స్థాపించారు. రెవెన్యూ శాఖలో ఎంతో బిజీబిజీగా ఉన్నా.. ఓ వైపు పర్యావరణ పరిరక్షణ.. మరోవైపు సామాజిక సేవ, పేదలకు అండగా నిలిచేందుకు ఈ హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ వేదికగా తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా వినాయక చవితిని పురస్కరించుకొని ఐడిఓసి లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి చేతుల మీదుగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. అంతే కాకుండా తమ అసోసియేషన్ తరుపున పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు ఆర్థికంగా సాయపడుతూ వారికి అండగా నిలుస్తున్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం చేసేందుకు విరివిగా క్యాంపులు నిర్వహించి పలువురి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. ఒక మంచి ఆలోచనతో ప్రారంభమైన ఈ మట్టి వినాయకుల వితరణ కార్యక్రమం ఇప్పుడు విస్తరించింది. చాలా మంది ముందుకు వచ్చి తాము సైతం మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం ప్రారంభించారు. రెవెన్యూ ఉద్యోగులు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఇలా సామాజిక సేవలో మమేకం కావడం పట్ల ఉద్యోగులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏవో, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కుమార్, కోశాధికారి బీ. విజయ్ కాంత్ రావు, ఉపాధ్యక్షులు భూపతి ప్రభు, కలెక్టరేట్ సూపర్నెంట్ శ్రీనివాసరావు, డిచ్పల్లి తహసిల్దార్ సతీష్ రెడ్డి, కలెక్టరేట్ ఉద్యోగులు రవీందర్ రెడ్డి, సంతోష్, ప్రవీణ్ కుమార్, ఉద్యోగులందరు పాల్గొన్నారు.

## ఇందూర్ అర్బన్ గణేష్ మండపాలకు ఎమ్మెల్యే ధన్పాల్ సహకారం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ధన్ పాల్ లక్ష్మీ బాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూర్ గణేష్ మండపాలకు రెండో రోజు అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని కొనసాగించారు. రెండో రోజు సైతం భారీగా మండపం నిర్వాహకులు రావడంతో వారికీ ఇబ్బంది లేకుండా పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు బాల గంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్ లను స్ఫూర్తిగా తీసుకొని హిందువులలో ఐక్యమత్యం పెంపొందించడానికి గత పదేళ్లుగా ధన్పాల్ లక్ష్మీ బాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ పేరుమీద ఇందూర్ నగర గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు. సెక్యూలర్ ముసుగులో హిందువుల ఐక్యతను విడగొట్టే కుట్రలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే మార్వాడి గో బ్యాక్ తీసుకొచ్చారని అన్నారు. హిందూ దేవి, దేవతల గుడులపైన హిందూ ఆడబిడ్డల పైన జరుగుతున్నా దాడులను హిందువులు సంఘటితం అయ్యి ఎదుర్కోవాలని సూచించారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహించడం జరిగిందని తెలియజేసారు. రెండు రోజుల్లో దాదాపు ఏడు వందల మండపలకు సహకారం అందించామన్నారు. హిందూ ధర్మ రక్షణ, మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం హిందువుల్లో ఐక్యత పెంపొందించే ప్రతి కార్యక్రమానికి తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలియజేసారు. గణపతి నవరాత్రులను యువత భక్తిశ్రద్దలతో నియమ, నిష్ఠలతో జరుపుకోవాలని, విగ్రహ ప్రతిష్టపన నుంచి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు హిందూ బంధువులందరు వీలైనంత వరకు మట్టి గణపతులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచిస్తూ ఇందూర్ అర్బన్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ధన్పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు లైసెన్సులు కలిగి ఉండాలి

**ట్రాఫిక్ నిబంధనలు ఆచరించాలి : సీఐ చందర్ రాథోడ్...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ సూచించారు.బుధవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మితిమీరిన వేగంతో ఆటోలు నడపవద్దని ఆటో డ్రైవర్ ఖచ్చితంగా యూనిఫామ్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్,ఆటోకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు.ఆటో కు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. తనిఖీల సమయంలో వీటిని సంబంధిత అధికారికి చూపించాలని అన్నారు. గడువు ముగిసిన ఆటోలను ప్రయాణానికి వినియోగించవద్దని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు,ఆటో ఓనర్లు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను స్వచ్ఛంద సంస్థలు,ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు పంపిణీ చేస్తున్నాయి.బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ వికాస్ మహాతో చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.కార్యాలయ సిబ్బందికి ,కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు అందజేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా సమీపంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేసారు.భక్తులలో పర్యావరణం పట్ల అవగాహన కల్పించడానికి వీలుగా వీటిని పంపిణీ చేశారు.కృత్రిమ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించడానికి వీలుగా వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు విట్ఠల్,శశి భూషణ్,ఏసీపీ శ్రీనివాస్,సీఐ వెంకటనారాయణ, టీపిసిసి డెలిగేట్ గంగా శంకర్ ,లయన్స్ కంటి అసూయాత్రి వ్యవస్థాపకులు బసవేశ్వర్ రావు,లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రతినిధులు చక్రవర్తి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో దోషికి 51ఏళ్ల జైలుశిక్ష

పోక్సో కేసులో నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దోషికి 51 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. అంతేకాకుండా దోషికి రూ.85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి రూ.7 లక్షల పరిహా రం అందించాలని కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. నల్గొండ జిల్లా, తి ప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. క్రైమ్ నం. 242/2021, తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. (ఎస్‌సి. నం.94/2022)లో, తిప్పర్తి గ్రా మం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూం ను ఎస్‌సి, ఎస్‌సి కోర్టు జడ్జి రోజారమణి దోషిగా తేల్చారు. అత్యాచారానికి 20 ఏళ్ల కారాగారం, పో క్సో చట్టం కింద మరో 20 ఏళ్ల కారాగారం, ఎస్ సి, ఎస్‌టి (సంబంధిత సెక్షన్) చట్టం కింద 10 ఏళ్ల కారాగార శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. వీటితో పాటు ఐపిసి సెక్షన్ 506 కింద ఏడాదిపాటు కారాగార శిక్షను కూడా విధించా రు. బాధితురాలు.. 16 ఏళ్ల బాలిక (ఎస్‌టి కమ్యూనిటీకి చెందిన అమ్మాయి). నల్గొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో తిప్పర్తి ఎస్‌ఐ శంకర్ బలమైన సాక్ష్యాధారాలను దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో (ఆగస్ట్ 2025) ఇది రెండోసారి. ఆ కేసులో బాలికపై అత్యాచారం చేసి, చంపిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.

## మహిళా, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**సమీక్ష సమావేశంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



మహిళా, శిశు సంక్షేమం కోసం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, సంపూర్ణ లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు, సిబ్బంది ఖాళీలు, సొంత భవనాల నిర్మాణాల స్థితిగతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్ అధికారులకు సూచనలు చేశారు. చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తున్నందున మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టిని కేంద్రీకరించాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ తదితర అంశాలను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన వారికి వైద్య సేవలు, అదనపు పోషకాహారం వంటివి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉంది, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీ.హెచ్.సీలకు రెఫర్ చేయాలని సూచించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటూ, ప్రతి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలన్నారు. విద్య, వైద్యారోగ్యం తదితర శాఖలతో సమన్వయం పెంపొందించుకుని, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. కాగా, జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె భారం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్న వారి వివరాలతో కూడిన జాబితాను సమర్పించాలని డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూ తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు సంపూర్ణంగా అమలు జరగాలని, పోషణ్ అభియాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా జైపాల్ రెడ్డి సుధాకర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేటు కళాశాలల యాజమాన్య నూతన కార్యవర్గాన్ని కామారెడ్డిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కామారెడ్డి ఆర్కే కాలేజీ సీయీవో ఎమ్. జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కేర్ డిగ్రీ కళాశాల అధినేత నరాల సుధాకర్, కోశాధికారిగా బోధన్ మీమ్స్ డిగ్రీ కాలేజీ యజమాని శ్రీనివాస్ రాజు, ఉపాధ్యక్షులుగా డిచ్పల్లి ఎస్సీఆర్ కాలేజీ యజమాని అరుణ్ రెడ్డి, బాన్సువాడ శశాంక్ డిగ్రీ యజమాని సయ్యద్ హాకీం, సంయుక్త కార్యదర్శిగా సిద్దార్థ కాలేజి నవీన్, లీగల్ అడ్వైజర్ గా ప్రముఖ న్యాయవాది మాజీ పీపీ రాజేందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. గత అధ్యక్ష కార్యదర్శులుగా పనిచేసిన హరిప్రసాద్, సంజీవరెడ్డి వీడ్కోలు సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు కాలేజీల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ప్రధాన కార్యదర్శి నరాల సుధాకర్ మాట్లాడుతూ.. ప్రైవేటు డిగ్రీ కళాశాలలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. చాలా కాలేజీలు మూత పడుతున్నాయని అన్నారు. కాలేజీలకు మునుపటి వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికల అధికారులుగా, కామారెడ్డి కాలేజి హరిస్మరణ్, బోధన్ ఉషోదయ కళాశాల సూర్యప్రకాశ్, ఆర్మూర్ నరేంద్ర కళాశాల శంకర్ ఎన్నికలు సజావుగా సాగేందుకు కృషి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో మారయ్య గౌడ్, హరి ప్రసాద్, సుజన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సంజీవ్, బాలాజీ, హకీం, విజయ్, గిరి, నవీన్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (27-08-2025)1_times of varha main (13-2).qxd 8/27/2025 7:22 AM Page 3



# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులు..

### పలు పాఠశాలల్లో మట్టిగణపతులు చేసిన విద్యార్థులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పర్యావరణానికి హాని కలిగించకుండా పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకుడినే పూజించాలని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పలువురు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ మేరకు జాన్కంపేట్ గ్రామంలోని ఇమేజ్ పబ్లిక్ స్కూల్, ఏఆర్పీక్యాంప్ హైస్కూల్ విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో, హెడ్మాస్టర్ నీల శైలజ మాట్లాడుతూ... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే పర్యావరణ నష్టాన్ని విద్యార్థులకు వివరంగా వివరించారు. రసాయనాలతో కూడిన ఈ విగ్రహాలు నీటిలో కరగకుండా జల కాలుష్యానికి దారితీస్తాయని, జలచరాలకు హాని కలిగిస్తాయని ఆమె తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటానికి అందరూ మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని ఆమె కోరారు. ఈ విగ్రహాల తయారీలో ఉపాధ్యాయులు శివకుమార్, మమత, సరిత, జమున కరెస్పాండెంట్ నాగరాజు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. అంతేకాకుండా, వారు ఆకులతో గణపతి చిత్రాలను కూడా తయారు చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచారు. ఇది ఒక పండుగలో భాగమైన పర్యావరణ హిత కార్యంగా వారు పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో టిబి ముక్త్ భారత్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్






కల్లడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల చిన్నపూర్ కల్లడి కేంద్రంలో టిబి ముక్త్ భరత్‌లో భాగంగా డాక్టర్ ప్రకాష్ ఆధ్వర్యములో క్యాంప్ నిర్వహించారు. కల్లడిలో 23 మందికి అనుమానితులకు కళ్లే కంటి , తెముడ,పరీక్షలు, 60 మందికి ఎక్స్-రే రీక్షలు నిర్వహించారు. చిన్నపూర్‌లో 23 మం ది అనుమానితులకు కళ్ళే,తెముడపరీక్షలు, 55 మందికి ఎక్స్-రే పరీక్షలు నిర్వహంచారు డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ టిబి వ్యాది సోకకుండా తీసుకొనవలసిన జాగ్రతలగురించి వివరించారు. ముందుగానే ఈ వ్యాధినిగుర్తించి తగుజాగ్రత్తలు పాటించి సకాలంలో చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్ తోపాటు విస్తీర్ణ అధికారి ప్రవీణ్ రెడ్డి సూపర్ వైజర్ సోమశేఖర్, ప్రభాకర్, సరిత, దమయంతి, సరిజ ,వనిత,సుజాత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానికులతో ప్రాణహాని ఉంది

### మీడియా సమావేశంలో ఒంటరి మహిళ ఆవేదన




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రహరీ గోడ విషయంలో స్థానికుల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఒంటరి మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలోని డొంకేశ్వర్ జి జి నడ్కుడ గ్రామానికి చెందన మాడవేడి గోదావరి తన ఆవేదనను వెలిబుచ్చారు. గ్రామంలోని తన సొంత ఇంటికి సంబంధించి గ్రామపంచాయతీ అనుమతి ప్రకారం ప్రహరీ గోడను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. చుట్టుపక్కల అయితే ఈ గోడను నిర్మించుకోకుండా తమ చుట్టుపక్కల ఉండే కొమరం వెంకటి అతని భార్య నాగమణి, కొమురం లక్ష్మి, మగ్గిడి అలియాస్ బుర్కా రవి, జవ్వాజి రాజేశ్వర్ గౌడ్, జవ్వాజి శేఖర్ గౌడ్, బొంగోని రాజా గౌడ్, మగ్గిడి గంగుబాయిలపై చట్టరీత్యా పోలీసులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఇటీవల కాలంలో తన ఇంటి వద్దకు వచ్చి వారు గొడవలు చేస్తున్నారని, దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడుతున్నారని తనను హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె వాపోయారు. దీనిపై నందిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు మామూలు కేసుగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని గోదావరి ఆరోపించారు. పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన తనను వేధించడం లేదని, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి నుంచి వారి నుంచి తనకు ఎప్పటికైనా ప్రాణహాని ఉందని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు, జిల్లా పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

## కలెక్టర్, ఎమ్మెల్యేలు పాఠశాలను సందర్శించాలి

### కాలూర్ జెడ్ పి హెచ్ ఎస్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కబ్జాకు గురైన జడ్పిహెచ్ఎస్ కాలూరు స్కూలు స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కాలూరు జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ముందు విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ కాలూరు హైస్కూల్ స్థలం మూడు ఎకరాల 18 గుంటలు ఉన్నదన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాటి అధికార పార్టీ నేతలు సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన స్కూలు స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారన్నారు. గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, పీ.డీ.ఎస్.యూ పోరాటంతో కబ్జాను నివారించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ముస్కె సంతోష్ అనే వ్యక్తి పాఠశాల స్కూలు స్థలాన్ని కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్నాడన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామన్నారు. అందరూ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారని, కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కై, కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు చెప్పినా టౌన్ ప్లానింగ్ అధికారులు వారి సూచనలను బేఖాతరు చేస్తున్నారన్నారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, రూరల్ ఎమ్మెల్యేలు పాఠశాలని సందర్శించి, కబ్జాను నివారించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు సృజన్, నసీర్, సాయికుమార్, వినోద్, అలేఖ్య, వైష్ణవి, మనితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ఘటనలు పునవృతం కాకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పునవృతం కాకుండా చూడాలని పి డి ఎస్ యూ, టి ఎస్ ఏ విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో విద్యార్థి ఉద్యమాలతో ఏర్పడిన మెడికల్ కళాశాలలో తరచుగా ర్యాగింగ్ ఘటనలు జరుగుతున్నాయని, ర్యాగింగ్ జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పైన ఉందని, విద్యార్థి సంఘాలను విద్యార్థులను కలవడానికి అనుమతులు ఇవ్వాలని, సీనియర్ జూనియర్ తేడా లేకుండా చూడాలని, సంబంధిత అధికారులు కూడా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, టి ఎస్ ఏ కిరణ్, పి డి ఎస్ యు సాయి కిరణ్, టి ఎస్ ఏ జ్వాల తదితదిరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మట్టి గణపతులను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. ధన్పాల్ లక్ష్మీ బాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకృతి షాపింగ్ మాల్ ముందు మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ధన్పాల్ లక్ష్మీ బాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదిహేను ఏళ్ల నుంచి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కాలుష్య నివారణకు భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని బహుమతి అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇందూర్ నగరంలో మండపం నిర్వాహకులు కూడా పీఓపీ విగ్రహాలు కాకుండా వీలైనంత వరకు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. కాలుష్య నివారణకు తన వంతు సహకారంగా ఈ సంవత్సరం వెయ్యి మట్టి గణపతులను మండపాలకు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఇందూరు నగర ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మి బాయి విట్టల్ గుప్త ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులతోనే పర్యావరణ పరిరక్షణ

### మట్టి వినాయకుల పంపిణీ లో జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మట్టి వినాయకులతోనే పర్యావరణానికి పరిరక్షణ కలుగుతుందని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆమ్రాద్ లో మట్టి వినాయకులను విద్యార్థులకు పంపిణీ చేశారు. విగ్రహాలను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ ప్రోత్సాహంతో చిత్రలేఖన ఉపాధ్యాయుడు రమేష్ విద్యార్థులతో గత వారం రోజులుగా 250 మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి వినాయకులనే ప్రతి ఒక్కరు పూజించాలని తెలియజేశారు. అమ్రాద్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులలో నైపుణ్యాలను తీర్చిదిద్దడానికి మట్టితో విద్యార్థుల ద్వారా వినాయక విగ్రహాలను తయారు చేయించడం పట్ల ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, చిత్రలేఖన ఉపాధ్యాయులు రమేష్, రిటైర్డ్ టీచర్ గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, సాయన్న, నీరజ, జలజ, అనిత, హేమలత, విజయలక్ష్మి, జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.






## మట్టి గణపతే మహా గణపతి...

### మట్టి వినాయకుల తయారీలో విద్యార్థులకు శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

విద్యార్థులలో పర్యావరణం పై అవగాహన కల్పించడానికి వీలుగా మట్టి వినాయకుల తయారీలో ఇందూర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందూర్ ప్రాథమిక పాఠశాలలో గణేశ్ చతుర్థి సందర్భంగా విద్యార్థులకు సహజ మట్టితో పర్యావరణ హిత వినాయక విగ్రహాలను తయారి పై శిక్షణ ఇచ్చారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో రూపొందించిన ఈ మట్టి విగ్రహాలను విద్యార్థులు ఇంటికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సదారాణి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. విద్యార్థులకు చిన్నతనం నుండి పర్యావరణం పైన అవగాహన అవసరమని అన్నారు. మట్టి వినాయక విగ్రహాలు తయారీతో పిల్లల్లో సృజనాత్మకతతో పాటు పర్యావరణ అవగాహన పెంపొందించినందుకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా విజయ్ కుమార్, శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ది నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 2025 - 27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గం ఎన్నికలు స్థానిక శ్రద్ధానంద్ గంజ్ లో గల మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు ఆర్ జగదీశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా 2025 - 27వ సంవత్సరానికి గాను అధ్యక్షునిగా సి. విజయ్ కుమార్ (నిషిత రాజు), ఉపాధ్యక్షులుగా కమల్ ఈనాని, కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా గజవాడ గణేష్ గుప్తా, కోశాధికారిగా పడకంటి వినోద్ కుమార్, వారి కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు హరిప్రసాద్, నర్సగౌడ్ తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అనేది అన్ని వ్యాపారవేత్తల సముదాయమని, వారి కార్యచరణలో ఏర్పడే సమస్యలు, నూతన ప్రణాళికలు పరిష్కారణల కోసం ఏర్పడిన సంస్థ నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కమర్షియల్ ఇండస్ట్రీ అని అన్నారు. ఈ ఎన్నికలలో మాజీ అధ్యక్షుడు మోటూరి దయానంద్ గుప్తా, ధర్మపురి సురేందర్, భక్తవత్సల్యం, శ్యాంసుందర్ అగర్వాల్ తదితరులతోపాటు అధిక సంఖ్యలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
27-08-2025
4

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో ఎన్జీఎస్ బాలికలకు ఓవరాల్ ఛాంపియన్షిప్

**5 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, 2 బ్రాంజ్ మెడల్స్**

**అద్భుత ప్రతిభతో మెడల్స్ సాధించిన నవ్యభారతి అథ్లెట్స్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దాస్ నగర్ లో గల నవ్యభారతి గ్లోబల్ స్కూల్ బాలికలు అండర్ 16 విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకున్నారు. నగరంలోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు సి. హెచ్. ఉదయ్ 60 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, కార్తీక జావ్లిన్ త్రో గోల్డ్ మెడల్, అన్విత 60 మీటర్స్ పరుగు పందెంలో గోల్డ్ మెడల్, అద్వైత లాంగ్ జంప్ గోల్డ్ మెడల్, అతుల్ పటేల్ బ్యాక్ త్రో లో గోల్డ్ మెడల్, క్రాంతి 600 మీటర్స్ పరుగు పందెంలో సిల్వర్ మెడల్, లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్, 60 మీటర్స్ పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్, సుశాంత్ జావలిన్ త్రో లో బ్రాంజ్ మెడల్ సాధించారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సాధించారని పాఠశాల చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్, కరస్పాండెంట్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజేతలను అభినందించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత రెండు నెలలలో నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల తరఫున విద్యార్థులు పాల్గొని రెండు ఛాంపియన్షిప్ లు సాధించడం, నలుగురు విద్యార్థులు ఉదయ్, కార్తీక, అన్విత, అద్వైత రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని ప్రశంసించారు. పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు ప్రత్యేకమైన క్రీడా ప్రణాళికను రూపొందించి, విద్యార్థులకు వివిధ క్రీడా అంశాలలో తర్ఫీదును ఇస్తున్నామని వారు తెలిపారు. గత సంవత్సరం తమ పాఠశాల తరఫున జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొన్న అంజలి జాతీయస్థాయి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. మెడల్ సాధించిన క్రీడాకారులకు శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని వ్యాయామ ఉపాధ్యాయులు ఇచ్చిన శిక్షణను ఏకాగ్రతతో పాటించి దానిని నిరంతర సాధన అంకిత భావంతో కృషి చేస్తే ఉత్తమ క్రీడాకారులుగా గుర్తింపు పొందుతారని హితవు చెప్పారు. అయితే నవంబర్ నెలలో ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తవుతుందని, విద్యార్థులు దీనిని సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అభినందన కార్యక్రమంలో హెచ్ఆర్ డైరెక్టర్ లత, ప్రిన్సిపల్ ఆంథోనీ, వైస్ ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఆగస్టు 31న నిర్వహించు తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరా టే ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయాలని అసోసియేషన్ అధ్యక్షుడు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి కుందేళ్ల రవి లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కుంగ్ ఫూ కరాటే పోటీలకు ప్రాచుర్యం పెంపొందించడానికి రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొనున్నారని తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులకు భోజన వసతి తోపాటు అన్ని వసతులు కల్పించబడతాయని తెలిపారు. ఈ పోటీలను సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. పోటీలను జిల్లాలోని క్రీడా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా పోటీలకు ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్, ఏరియా జీఎం జి దేవేందర్ హాజరు కానున్నారన్నారు. ప్రస్తుత కాలంలో ఆత్మరక్షణ ఎంతో ముఖ్యమని, విద్యార్థులందరూ ఆత్మ రక్షణ విద్యను నేర్చుకోవాలని, దానికి తగ్గట్టుగా విద్యార్థుల అభిరుచి మేరకు తల్లిదండ్రులు సైతం వారి పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆల్ స్టైల్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, సభ్యులు కృష్ణ, అనూష లు పాల్గొన్నారు.

# జి.జి. కళాశాలలో అవధాన ప్రక్రియ పరిచయం పై అతిథి ఉపన్యాసం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల కొరవి గోపరాజు తెలుగు విభాగం ఆధ్వర్యంలో "అవధాన ప్రక్రియ పరిచయం" అనే అంశంపై మంగళవారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలలోని వారు పద్యరచనలతో పాటు గణితం, రసాయన శాస్త్ర అంశాలను తమ ప్రతిభ చేత పద్యాలలో వెల్లడిస్తున్నారని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా సాహిత్య కృషి చేసి కేంద్ర స్థాయి అవార్డులు అందుకుంటున్నారని, వారి రచనలు వివిధ విద్యా సంస్థల్లో పాఠ్యాంశంగా పెడుతున్నారు. ఆవిధంగా విద్యార్థులు మీ సామర్థ్యాలు మెరుగు దిద్దుకోవాలని అన్నారు. కార్యక్రమ ముఖ్య వక్త, యువ అవధాని బాణావత్ నితిన్ "అవధాన ప్రక్రియ పరిచయం" అనే అంశంపై విస్తృతోపన్యాసం చేశారు. అవధానం తెలుగు భాషకు సంబంధించిన విశిష్టత, ప్రత్యేకత అని, ప్రస్తుతం ఈ ప్రక్రియలో యువకులు కొద్దిమంది కృషి చేస్తున్నారని అన్నారు. అవధానంలోని మౌలికమైన అంశాలు, లక్షణాలు, అవధానం చేసే విధానాలు, అవధానంలోని అంశాలను ఉదహరిస్తూ విద్యార్థులకు చక్కటి అవగాహనను కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, తెలుగు విభాగాధిపతి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, పీఆర్.ఓ. డాక్టర్ దండుస్వామి, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, అదనపు పరీక్షలు నియంత్రణ అధికారి వినయ్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, కార్యక్రమ నిర్వాహకుడు ఆర్. రాజేశ్వర్ తెలుగు అధ్యాపకులు కె. గంగాధర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శమంత, రాధిక, అర్చన, ప్రతిభ, సుభాషిని దేవి గ్రంథాలయ అధికారి డాక్టర్ పూర్ణచంద్రరావు, సూపరింటెంట్ ఉదయభాస్కర్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టిఎన్జిఓ హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ప్రోత్సహించే పర్యావరణహితమైన బంకమట్టి వినాయకుడిని అందించి, మట్టి వినాయకుని గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ రసాయనాలు, రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గడియారం శ్రీహరి, గుండేటి యోగేశ్వర్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, పొన్న మల్లయ్య, శ్రీపతి బాబురావు లు పాల్గొన్నారు.



# తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధి కోసం వెయ్యి కోట్లు కెటాయించాలి

**నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలి**

**మోదీ పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు**

**కనీసం రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించలేని కాంగ్రెస్ ప్రభుత్వం**


**విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు విరాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్పల్లి



నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి లో గల తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల ప్రత్యేక బడ్జెట్ కెటాయించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విరాజ్ పాల్గొని మాట్లాడారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా ప్రైవేటీకరణ, విద్యా కాషాయీకరణను అమలు చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు పోరాడి సాధించుకున్న తెలంగాణలో సైతం ప్రజా ప్రభుత్వం అని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యాశాఖ మంత్రి నియమించలేదని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేయాలని, లేదంటే యూనివర్సిటీలకు భవిష్యత్తు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పేరుతో నిజామాబాద్ జిల్లాలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలు లేవని, మెడికల్ ఎమర్జెన్సీ వస్తే నర్స్, డాక్టర్ లేరని, ఎమర్జెన్సీ వాహనం కూడా లేదని ఆరోపించారు. తెలంగాణ యూనివర్సిటీతో రాష్ట్రంలో వున్న ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం, తెలంగాణ యూనివర్సిటీ మాజీ నాయకులు భరత్, యూనివర్సిటీ కన్వీనర్ సంజీవ్, కో కన్వీనర్ చందు, సాయి, అజయ్, భార్గవి, మోక్షిత్, భీమేష్, ప్రభాస్, పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి ఘన స్వాగతం పలికిన శ్రీ లక్ష్మీ విజయ్ గణేష్ మండలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని దీపక్ నగర్ శ్రీ కృష్ణ గార్డెన్ సమీపంలోని శ్రీ లక్ష్మీ విజయ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలిలో కొలువు దీరనున్న గణనాథుని ప్రతిమకు సోమవారం మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ నల్లాల ఓదెలు, ఆయన సతీమణి మాజీ జిల్లా జడ్పీ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, రత్నం ప్రదీప్, గాదం జనార్దన్ లు హాజరై, ఊరేగింపులో పాల్గొన్నారు. ఈసందర్భంగా 100 ద్విచక్ర వాహనాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ శోభయాత్ర పట్టణంలోని పాత బస్టాండ్ నుండి మార్కెట్ ప్రాంతం గుండా మండలి మండపం వరకు కొనసాగాగ, శోభాయాత్రలో స్థానిక నాయకులు, ప్రత్యేక ఆహ్వానితులు, భక్తులు భారీగా పాల్గొని, గణనాధునికి ఘనస్వాగతం పలికారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నేటి మొదలు మండలి ఆధ్వర్యంలో ఘనంగా చవితి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కమిటీని సభ్యులు పాల్గొన్నారు.

# కొలువుదీరనున్న భారీ గణనాథుడు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని యాపల్ అబ్రహం నగర్ లో శ్రీ సిద్ధి వినాయక మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలలో 18 ఫీట్ల భారీ గణనాథుని ప్రతిష్టించి, వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి ప్రత్యేక వాహనంలో 18 ఫీట్ల భారీ విగ్రహాన్ని మంగళవారం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలో పాత బస్టాండ్ నుండి మండలి మండపం వరకు కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భం కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సిద్ధి వినాయక మిత్ర మండలి ఆధ్వర్యంలో 18 ఫీట్ల భారీ గణపతిని నెలకొల్పడం జరుగుతుందన్నారు. గణపతి నవరాత్రి వేడుకల్లో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు పిండి సురేష్, బొద్దిరెడ్డి సదాశివారెడ్డి, బొద్దిరెడ్డి వెంకట్రెడ్డి, మహేష్, ఆకాష్, కమలాకర్, అభిరామ్, పండు, పార్థు లు పాల్గొన్నారు.

# మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




మట్టి గణపతి నెలకొల్పడంతో పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని జిల్లాలోని ధర్మారావుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో మట్టి గణపతి మహా గణపతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల జరిగే నష్టాలు వివరించడం తోపాటు సహజసిద్ధమైన మట్టి, 21 రకాల పత్రములతో గణపతి పూజించడం వల్ల చెరువులు, కొలనుల నీటిలో ఏ విధంగా ఔషధలు సంతరించుకుంటాయో వివరించారు. సహజ సిద్ధమైన గణపతి విగ్రహాన్ని పూజించాలనే ఆలోచనతో పాఠశాల విద్యార్థులు కొబ్బరి పీచు తో తయారుచేసిన వినాయక విగ్రహం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. గణనాధుని భక్తి ప్రవృత్తులతో కొలవడమే కాకుండా రేపటి గణపతి పండుగలో మట్టి విగ్రహం ఉపయోగించడమే కాకుండా సహజమైన వస్తువులతోనే పూజా కార్యక్రమంలో కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్సులో చెలరేగిన మంటలు



ఆర్టిసి బస్సులో మంటలు చెలరేగిన సంఘటన మెహిదీపట్నంలో మంగళవారం చోటుచేసుకుంది. మెహిదీపట్నం ఆర్టిసి డిపోకు చెందిన బస్సు లింగంపల్లికి వెళ్లి తిరిగి మెహిదీపట్నం బస్టాప్ వద్దకు వచ్చింది. బస్టాప్ వద్దకు రాగానే బస్సు ఆగిపోయింది. ప్రయాణికులను అప్పటికే బస్సులో నుంచి కిందికి దింపాడు. బస్సును రోడ్డుపక్కన ఆపేసిన డ్రైవర్ తిరిగి స్టార్ట్ చేసేందుకు బానెట్ ఓపెన్ చేసి సెల్ఫ్ స్టార్ట్ చేయగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే డ్రైవర్ కిందికి దిగగానే మంటలు ఎక్కువయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. అప్పటికే బస్సు ముందుభాగం పూర్తిగా దగ్ధమైంది. సంఘటన స్థలానికి చెరుకున్న మెహిదీపట్నం డిపో మేనేజర్, మెకానిక్ విభాగం సిబ్బంది ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

# 28న విద్యుత్ అమరవీరుల సమస్మరణ సభను జయప్రదం చేయండి

**పిలుపునిచ్చిన వామపక్ష పార్టీలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




28న నిర్వహించే విద్యుత్ అమరవీరుల సమస్మరణ సభను జయప్రదం చేయాలని వాము పక్షాల పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, సిపిఐ నగర కార్యదర్శి. వై. ఓమయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి సుధాకర్ హాజరై మాట్లాడారు. 2000 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాలను అమలజర్పటంలో భాగంగా విద్యుత్ చార్జీలను పెంచటానికి నిర్ణయించటంతో చార్జీల పెంపుదలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఓం పక్షి పార్టీల ఆధ్వర్యంలో వంద రోజులకు పైగా వివిధ ఆందోళనలు పోరాటాలు నిర్వహించటం జరిగిందని, వేలాదిమంది ఈ పోరాటంలో కేసుల పాలైనారని, వందలాది మంది జైల్లో మగ్గటం జరిగిందని, అంతిమంగా సంవత్సరం ఆగస్టు 28 నా చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంలో అప్పటి ప్రభుత్వం వామపక్ష పార్టీల కార్యకర్తల పైన ప్రజల పైన భాష పవాయు గోళాలను ప్రయోగించటం తో పాటు కాల్పులు జరపటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వందలాదిమంది గాయాలపాలై ఆస్పత్రుల్లో చేరారని తీయడం జరిగిందని, నాటి నుంచి నేటి వరకు విద్యుత్ చార్జీల పెంపుదల పట్ల ప్రభుత్వాలు అడుగు వేయటానికి ఆ పోరాటం ద్వారా పద్దదని వారు ఉన్నారు. విద్యుత్ అమరవీరులు 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో ఈ నెల 28న ధర్నా చౌక్ లో పీర్ల సంస్మరణ దినోత్సవం నిర్వహించాలని వామపక్ష పార్టీలు నిర్ణయించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నగర నాయకులు కటారి రాములు, సిపిఐ నాయకులు గంగాధర్, రంజిత్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
27-08-2025


# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వాటర్ ఫిల్టర్‌లు ప్రారంభం

## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్...

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవాన్ని బోనగిరి పార్లమెంటు సభ్యులు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభోత్సవం చేశారు. అక్కడనుండి జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. తదుపరి తుంగతుర్తి మండల పరిధిలోని ఆరోగ్య కేంద్రంలో వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. వారు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో మంచినీటి ప్లాంట్లను ప్రారంభం చేసి రోగులకు, హాస్పిటల్స్ సిబ్బందికి ప్రతిరోజు త్రాగడానికి వచ్చిపోయే పేషెంట్లకు స్వచ్ఛమైన త్రాగునీరు అందివాలనే సంకల్పంతో ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఒక వాటర్ ఫిల్టర్ ను ఎంపీ నిధుల నుండి తేవడం జరిగిందన్నారు. ఒక్కొక్క వాటర్ ఫిల్టర్ కు మూడు లక్షల నుండి నాలుగు లక్షల వరకు నిధులను వెచ్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండడానికి ఉచిత విద్య వైద్య సదుపాయాలను మెరుగుపరచినప్పుడే రాష్ట్ర ప్రజలు బాగుపడతారని ఆయన గ్రామ ప్రజలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఇంకా ప్రజలకు దగ్గరగా మమేకమై వారికి చేయవలసిన సౌకర్యాలను మెరుగుపరచడానికి కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ పలు సంఘాల నాయకులు మా దృష్టికి తేవాలని అన్నారు. ప్రతి మండలంలో ప్రజలకు అన్ని వసతులు కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు జిల్లా మంత్రులు మనకు అందుబాటులో ఉండి మనం అడిగిన వాటిని తప్పకుండా అమలు చేస్తారని పలు మండలాల పార్టీ నాయకులకు ఆరోగ్య సిబ్బందికి తెలియపరిచారు. గత పది సంవత్సరాల కాలంలో అంత అవినీతిమయంలో అప్పుల మయంలో కూరుకుపోయి మన ప్రభుత్వం రాగానే ఆ అప్పులను మన చేతిలో పెట్టి వడ్డీలతో మన ప్రభుత్వాన్ని దివాలా తీసే విధంగా గత పాలకుల నిర్లక్ష్యంతో ఆనాటి మంత్రులు చేసిన నిర్వాకానికి ఈరోజు మనం మూల్యం చెల్లిస్తున్నామని ఇప్పటికైనా ఆరోగ్య కేంద్రాలను మెరుగుపరచాలని ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య సిబ్బంది డాక్టర్ వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ డాక్టర్ నిర్మల్ కుమార్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్లు డాక్టర్ రాజా,డాక్టర్ మణిదీప్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీణ, ఆయుష్ మెడికల్ అథారిటీ హెడ్ నర్సులు,ఎమ్మార్వో దయానంద్,ఎంపీడీవో కిరణ్.ప్రజాప్రతినిధులు శేష్ కుమార్,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుడిపాటి నరసయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,జిల్లా ఎన్ ఎస్ యు ఐ యువజన నాయకులు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పలువురు మహిళ కాంగ్రెస్ నేతలు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకినేని రమేష్, అజయ్, మాచర్ల అనిల్, గంగరాజు, శ్రీనివాస్,దేవాలయ చైర్మన్ సంజీవ,కటకం సూరయ్య, ముత్యాల వెంకన్న, రాములు,జలంధర్, మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# నాగారం బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం ప్రాంతంలో గల ప్రభుత్వ బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల / కళాశాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుండగా, సరిపడా ఫ్యాకల్టీ ఉన్నారా అని ప్రిన్సిపాల్ కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో స్టడీ అవర్స్ కొనసాగుతుండగా, పాఠశాల విద్యార్థులకు మాత్రం స్టడీ అవర్స్ నిర్వహించని విషయాన్ని గమనించిన కలెక్టర్ పాఠశాల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి భోజనం తర్వాత 9 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహించాలని షెడ్యూల్ ఉండగా, ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. స్టడీ అవర్స్ నిర్వహించకపోతే చదువులో విద్యార్థులు ఎలా ప్రతిభ చూపుతారని అసంతృప్తి వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల సిబ్బందిని మందలించారు. మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్త బషీర్ కు అక్కడి నుంచే ఫోన్ చేసి రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహణ సక్రమంగా లేదని, పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం తదితర సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరి, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కళాశాలలో, పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారనే వివరాలను అటెండెన్స్ రిజిస్టర్లో పరిశీలించారు. సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# ఇంతమంది మనవాళ్ళున్నా.. ఇప్పించలేక పోతున్నారెందుకు?

## ప్రభుత్వ ప్రధాన పదవులలో మనవాళ్ళు ఉన్నప్పటికీ గీతా కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వ లేదు..

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిటైమ్స్ ఆఫ్ వార్త



కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురైన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇవ్వడం లేదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ ప్రధాన పదవులలో పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ప్రచార కార్యదర్శి మధుయాష్కీ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి వృత్తిలో ప్రమాదానికి గురైన 710 మందికి ఇవ్వాల్సిన 12 కోట్ల 60 లక్షలు ఇప్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు వారి దృష్టికి తీసుకుపోయామని 2024 జూలై 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లస్కర్ గూడ సభలో ఈరోజే, ఇప్పుడే విడుదల చేస్తామని చెప్పారని పైన తెలిపిన వాళ్లందరూ ఈ సభలో ఉన్నారని అయినా ఫలితం లేకపోవడంతో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సరిగ్గా సంవత్సరం తర్వాత అదే రోజు 2025 జులై 14 వ తేదీన బాధితులే స్వయంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేశారని అయినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఇప్పటికైనా చొరవచేసుకని బాధితులకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని కోరారు.

# రైతులందరికీ సరిపడా యూరియాను తక్షణమే సరఫరా చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త




సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు- కూలీసంఘంసంయుక్త ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ సనప పొమ్మయ్య ,బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా మైదాన ప్రాంతంలో అరకొర వర్షాలతో రైతాంగం బోర్లు బావుల ద్వారా అష్ట కష్టాలు పడి సేద్యం చేసి నాట్లు వేసినారు చల్లుదామంటే యూరియా అందుబాటు లేక మహా ఇబ్బంది పడుతున్నారు. పైరులు దెబ్బతింటున్నవి ప్రభుత్వపరంగా గాని, బహిరంగ మార్కెట్లో కానీ యూరియా అరకొరగా దొరుకుతుంది. అధికారుల కనుసన్నలలో రాజకీయ నాయకుల చాటుమాటు సిఫారసులతో బహుకొద్దీ మందికి యూరియా లభిస్తున్నది. దీనికి తోడు బ్లాక్ మార్కెట్ లో రైతుల అత్యవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉన్న కొద్దిపాటి యూరియాను అధిక ధరలకు అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంకా కొంతమంది అక్రమ వ్యాపారులు గోడౌన్లలో, నిలువ కేంద్రాల్లో, అక్రమంగా యూరియాను దాచి రాత్రికి రాత్రి అమ్ము కుంటున్నారు. ప్రభుత్వం అదిగో యూరియా తెప్పిస్తున్నాం, ఇదిగో రేపు వస్తుంది. అని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం శూన్యం.ప్రభుత్వం అలసత్వాన్ని ,మొద్దు నిద్రను వీడి తక్షణమే యూరియాను దిగుమతి చేసుకొని ఈ సీజనుకు సరిపడా రైతాంగానికి తక్షణమే ఇవ్వాలన్నారు.లేనట్లయితే సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగంతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. "అదునాపదదునా" అన్నట్లుగా ఇంకా ఆలస్యం జరిగితే వరి పంట తీవ్రంగా దెబ్బతింటుంది. ప్రభుత్వం చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వం.వ్యవహరించకూడదన్నారు. తక్షణమే అక్రమంగా నిలువ చేసిన గోడౌన్ల పై అధికార యంత్రాంగం దాడులు నిర్వహించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి.అలాగే సన్న,చిన్నకారు, పేద రైతాంగానికి సబ్సిడీపై సరిపడినంత యూరియాను తక్షణమే సరఫరా చేయాలి. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ, అఖిల భారత రైతు- కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్.కె మదార్, ఆరెం కోటక్క, జవ్వాజి బాలయ్య, జాటోత్ భి క్షపతి, హెచ్చ్ యాకయ్య, జిన్నా కవిత, లింగాచారి, కృష్ణ, సరిత, కాటమరాజు, ఎర్రయ్య, ధారావత్ సుమన్, గణేష్, భానోత్ వీరన్న, సట్ల యాకయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు .

# అమరుల కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత స్కీమ్

## ఆకాల మరణం చెందిన కుటుంబాల సంక్షేమానాకి భరోసా.

## కె. నరసింహ ఐపిఎస్,. జిల్లా యస్.పి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రాథోడ్ అకాలంగా మృతి చెందినారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబానికి పోలీసు భద్రత స్కీం యొక్క నగదు చెక్కు ను జిల్లా యస్.పి నరసింహ ఐపిఎస్ ఈరోజు అందజేసినారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. రమేష్ కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని యస్.పి తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మౌనిక, సిబ్బంది ఉన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలి

## ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి.

## సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు రాష్ట్ర ప్రజలకి అనేక హామీలను ఇవ్వడం జరిగింది. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం అరు గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ఈరోజు మహబూబాబాద్ పట్టణం లో గల బట్టుఅంజన్న నగర్ లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అనేక వాగ్దానాలు ఇచ్చింది. ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు కావొస్తుంది కానీ ఇంతవరకు ప్రజలకిచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయక పోగా అనేక కుంటి సాకులు చెప్పుతూ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు న్న వారిపై అక్రమ కేసులు పెడుతుందన్నారు. రాష్ట్రంలో అర కొరగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేసి వాటికి అనేక ఆంక్షలు,నిబంధనలు విధిస్తు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులపాలు చేస్తుందన్నారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రభుత్వ అధికారులు ఎంపిక చేయాల్సి ఉండగా అధికార పార్టీ నేతలే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తు వాళ్ళకి అనుకూలమైన వారికి ఇస్తున్నారని పొమ్మయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని,అలాగే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు,పార్టీ కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు జిన్నా కవిత, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సట్ల యాకయ్య, పి వై ఎల్ నాయకులు దారావత్ సుమన్, గుగులోత్ గణేష్, ఏఐటిఎంఎస్ జిల్లా నాయకులు బానోత్ వీరన్న, బట్టు అంజన్న నగర్ వాసులు దారంగుల ఎల్లమ్మ, సంపంగి పచ్చయ్య, శ్రీదేవి, దారంగుల వెంకన్న, జిల్లాల వెంకటలక్ష్మి, బోయిన ఉప్పలయ్య, బాగా శ్రావణి, ఆలకుంట్ల సాయిలు, బానోత్ వీరన్న, యశోద, సంపంగి రాజశేఖర్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కి మట్టి విగ్రహం అందించిన టిఎన్జీవో హౌసింగ్ కాలనీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ బోర్డ్ కాలనీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలు భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం అందించేందుకు హౌసింగ్ బోర్డ్ వినాయక మండలి సభ్యులు టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి నేతృత్వంలో కలెక్టర్ చేతుల మీదుగా కాలుష్యం నియంత్రణ మండలి రూపొందించిన మట్టి వినాయకుడి ప్రతిమ పోస్టర్లు ఆవిష్కరించారు. టీఎన్జీవో హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా నిర్వహించే సిద్ధి వినాయక మండలి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ప్రోత్సహించే పర్యావరణహితమైన మట్టి వినాయకుని పూజించాలని మట్టి వినాయకుని విగ్రహాన్ని కలెక్టర్ కు అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రభుత్వ"వాల్టా "చట్టం అథారిటీ సభ్యుడు గుండేటి యోగేశ్వర్, కార్యదర్శి భూముల రామ్మోహన్, కోశాధికారి సైండ్ల మొండయ్య, పొన్న మల్లయ్య, శ్రీపతి బాబు రావు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్లతో ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమృత్ 2.0తో అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగు నీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పాడైన ఆర్ఓ ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎంపిసి విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణలో భాగంగా సంస్థ ఉద్యోగులకు, పట్టణ ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తుందని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విగ్రహాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువులలో, నదులలో నిమజ్జనం చేస్తే జలచరాలకు హాని కలగడంతో పాటు నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. పర్యావరణ హితం కొరకు అందరూ మట్టి విగ్రహాలని పూజించాలని కోరారు. వినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులు, పట్టణ భక్తులు ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, పూలు పత్రిలతో భక్తి శ్రద్ధలతో నిత్య పూజలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ఆదేశానుసారం మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు, పట్టణ ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రంగురంగుల విగ్రహాలతో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గించి, ప్రకృతి ప్రేమికులుగా మట్టి గణపతిని పూజిద్దామని కోరారు. పర్యావరణహిత గనులకు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందన్నారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకటరెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు బానయ్య లు పాల్గొన్నారు.



## నాగిలిగొండలో సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణి

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



చింతకానిమండలం, నాగిలిగొండ గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు భట్టివిక్రమార్క సహకారం తో వారి ఆదేశాలమేరకు సుమారు 1,71,500 వేల రూపాయల చెక్కులు పంపిణి చేయడం జరిగింది, లబ్దిదారులు కొనకంచి వెంకటేశ్వర్లు 60,000 రూపాయలు, ఆర్లపాటి లక్ష్మి 17,500 రూపాయలు, బలుగూరి ఎలినా 32,500 రూపాయలు, కొంగర రవి 29000 రూపాయలు, షేక్ కాజాబి 32,500 చెక్కులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి , ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి , కోశాధికారి పంది మురళి , షేక్ బాషా , కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిన్ని లక్ష్మయ్య, చంద్రారెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ షెడ్డు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**





బిక్కనూర్,పట్టణ కేంద్రంలోని ,కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద బచ్చు గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి గణపతి నవరాత్రుల ఉత్సవాల కోసం ప్రజల కోసం ఏర్పాటు చేసినటువంటి షెడ్డు ప్రారంభించడానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ,కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ప్రజల అభీష్టం మేరకు వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఒక్కొక్కటిగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలియజేశారు. అందరి సహకారంతో మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేస్తామని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ ఇలా ఫౌండేషన్ల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని సహాయం చేయడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి సంక్షేమ పథకం ప్రజల వద్దకు తీసుకొస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తునికి వేణు, అందే దయాకర్ రెడ్డి, రామచంద్రం , డప్పు రవి, అత్వెల్లి శ్రీనివాస్, బాబు, ఎమ్మార్పీఎస్ శంకర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శ

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి, తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల పరమపదించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, జైపాల్ రెడ్డి నివాసంలో, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.రామచంద్రా రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



# కార్యదర్శుల సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం

**జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో ఇటీవల విధుల నుంచి తొలగించిన టర్మినేషన్ ఓపీఎస్ లను సస్పెండ్ అయిన పంచాయతీ కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తో ఉద్యోగుల సమస్యలపై పలు అంశాల పైన చర్చించి వారికీ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ..గత రెండు సంవత్సరముల నుండి సర్పంచులు లేకపోయినప్పటికీ గ్రామాలకు మెయింటెనెన్స్ కోసం ఎటువంటి నిధులు రాకపోయినప్పటికీ శానిటేషన్ వీధి దీపాలు ఇతర గ్రామపంచాయతీ నిర్వహణ ఖర్చులు పంచాయతీ కార్యదర్శులు తమ జేబుల నుంచి పెట్టుకొని గ్రామాలలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా కృషి చేస్తున్నారన్నారు, దానితో పాటుగా ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్,మిషన్ భగీరథ, అన్ని రకాల సర్వేల్లో పాల్గొంటూ ప్రభుత్వ లక్ష్యాలు నిర్వహించడంలో కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపతి బాపూరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్న మల్లయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రావణ్ కుమార్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు గోళ్ళ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు పూదరి నరేందర్, కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆదేశానుసారం ముఖ గుర్తింపుతో పింఛన్ల పంపిణీ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు నూతన మొబైల్స్, 143 మంత్ర ఎల్ 1 డివైస్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పింఛన్లు పంపిణీ చేయు తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు మొబైల్స్, అనుబంధ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, డిపిఎం అన్నాజీ, ఎపిఎం రాజ్ కుమార్, తెలంగాణ ఆన్ లైన్ జిల్లా సమన్వయకర్తలు మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొక్కలగుట్ట గ్రామ సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**



మండలంలోని బొక్కలగుట్ట గ్రామ పంచాయతీనీ మంగళవారం మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ నందు కంపోస్టు ఎరువు తయారు చేయాలని, ఈ వర్షా కాలంలో అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, బై టెక్స్ స్ప్రే చేయించాలన్నారు. నర్సరీని పరిశీలించి, మొక్కలకు నీరు అందించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలన్నారు. వాటర్ అండ్ శానిటేషన్ కు సంభందించిన 7 రిజిష్టర్లను పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీని మండల ఎంపీడీవో ఎం రాజేశ్వర్ సందర్శించారు ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసరాలుగా ఉండాలని సూచిస్తూ, వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ఎంపిఓ ఎం సత్యనారాయణ , బొక్కల గుట్ట గ్రామ పంచాయితీ కార్యదర్శి విద్యలత, వెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**బిక్కనూరు సిఐ, సంపత్ కుమార్. ఎస్సై ఆంజనేయులు**

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని బిక్కునూరు సిఐ, సంపత్ కుమార్. ఎస్సై ఆంజనేయులు,సూచించారు. మంగళవారం బిక్కనూరులో పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. నిమజ్జనం రోజు డీజే పెడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల్లో నుంచి వచ్చినటువంటి ప్రజలకు యూత్ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సంకీర్త్, నార్త్ ఏఈ బాలాజీ,ఆర్ ఐ ,బాలయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు





since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం...

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కేపిహెచ్ బి 114 డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో, ప్రకృతి సిద్దమైన మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమ లు నీటిలో వేగంగా కరిగి పోతాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి రసాయన లతో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరిగేందుకు చాలా సమయం పడుతుంది, ఆయా ప్రాంతాల్లో నీరు కలుషితం అవుతుంది. కాబట్టి పర్యావరణ హితమైన మట్టి గణపతి లనే పూజిద్దాం- ప్రకృతి ని కాపాడుకుందాం. ఆనవాయితీగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను తయారు చేయించి సర్దార్ పటేల్ నగర్ లో ఉన్న కాలనీవాసులకు, వసంత్ నగర్, వన్ సిటీ, గోపాల్ నగర్, సిక్సత్ ఫేస్, నైన్త్ ఫేస్, బస్తీ వాసులకు



మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాలనుండి సాయిబాబా చౌదరి నిర్వహిస్తున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పర్యావరణా న్ని కాపాడుతూ చక్కని వాతావరణం లో గణేష్ చవితి పండగను



జరుపుకోవడం మంచి సాంప్రదాయమని తెలుపుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆ గణపతిని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి కోరారు...ఈ కార్యక్రమం లో సిక్స్ ఫేస్ రామారావు, శ్రీరామ్, లయన్ క్లబ్ రేఖ, వన్ సిటీ దయాకర్ రెడ్డి, రమణారెడ్డి, గోపాలనగర్ సునీల్, ధర్మారావు, సూరిబాబు, సురేష్ వర్మ, సునీల్ రెడ్డి, సర్దార్ పటేల్ నగర్, సాయిబాబా మిత్ర మండలి,లక్ష్మణ్, నవీన్, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు...

# మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పరిస్థితి ఘోరం...

## నెల రోజులలో మరమ్మతులు చేసి పెదలకు అందుబాటులో కి తేవాలి...

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్ బి డివిజన్ లోని నాలుగో ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పరిశీలించారు... ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు.. ఉపయోగించుకున్నారని.. కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు మరియు జంతువులు వ్యర్థాలతో.. అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడంతో ఎందుకు ఈ పరిస్థితి తీసుకొచ్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. సరైన మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు ... తిరిగి



మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో, కేపీహెచ్ బి డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బిఆర్ ఎస్ నాయకులు పాతూరి గోపి,రాజేష్ రాయ్, ఈఈ రమేష్..డీ ఈ శంకర్... అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు...

# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

## సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణిలో పనిచేసే ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువు అవుతుందని సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, ఇతర అధికారులతో కలిసి ఆయన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కేకే ఓసీపీ, కేకే %-%5 భూగర్భ గనిని సందర్శించారు. ముందుగా కేకే ఓసీపి వ్యూ పాయింట్ నుండి పరిశీలించి, ఓసీ క్వారీలో పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించారు. తదనంతరం ఏరియాలోని కేకే%-%5 భూగర్భగని లోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, గని మేనేజర్ రామరాజు, ఏరియా అధికారులు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో లాయర్‌పై దాడిని ఖండించిన బిచ్కుంద న్యాయవాదులు

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**

కూకట్పల్లి కోర్టు పరిధిలో కేసు పనిమీద వెళ్ళిన న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై ఈనెల 25న ప్రతిపక్ష పార్టీ వ్యక్తులు కట్టెలతో దాడి చేయడాన్ని బిచ్కుంద న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు లిలిఇలాంటి దౌర్జన్యాలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై, సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.ప్రకాష్, జనరల్ సెక్రటరీ ఈ. శివాజీ, ఉప అధ్యక్షులు రాజేష్ దెస్ముక్, న్యాయవాదులు యం.లక్ష్మణ్ రావు, టీ. విఠల్, జి. మల్లేశ్వర్, ఏ. విఠల్ రావు, షేఖ్ మొహమ్మద్, పి.రవి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్‌లో బంగారు పతకం సాధించిన శ్రీకాంత్..

## అభినందించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

మోతి నగర్ కు చెందిన సిహెచ్. శ్రీకాంత్ జాతీయ స్థాయిలో బాడీ బిల్డింగ్ లో బంగారు పతకం సాధించిన సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఆ యువకుడ్ని సన్మానించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన యువకులు రాష్ట్ర , జాతీయ అంతర్జాతీయ.. స్థాయిలో క్రీడల విభాగంలో అత్యున్నత పురస్కారాలు సాధించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని.. తల్లితండ్రులు కూడా పిల్లల్ని క్రీడలు పట్ల ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయని.. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయని నియోజకవర్గంలో క్రీడలకు సంబంధించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని . ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ తండ్రి చిన్న రమేష్ మోతి నగర్ కు చెందిన నాయకులు, రాజ్ కుమార్ గౌడ్, సత్యనారాయణ, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు..



# బాన్సువాడలో నేడు మట్టి గణపతుల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 7:30 నిమిషాలకు తాడుకోల్ జర్నలిస్టు కాలనీలోని వినాయక మండపం వద్ద డిఎస్పి విట్టల్ రెడ్డి చేతుల మీదుగా మట్టి గణపతి ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి గణపతులను పూజించాలని, కృత్రిమ రంగులతో తయారుచేసిన గణపతుల వల్ల నీటి కాలుష్యం ఏర్పడి జీవరాశులకు హాని కలుగుతుందని బాన్సువాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బైరి సుధాకర్ గౌడ్ తెలిపారు .భక్తులు మట్టి గణపతులను తీసుకువెళ్లి పూజించాలని ఆయన కోరారు.

# చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపతుల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త- భిక్కనూర్**



బిక్కనూర్ పట్టణ కేంద్రంలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు మండలాల్లో మట్టి వినాయక గణపతిలను టోకెన్ పద్ధతిలో పంపిణీ చేయడం జరిగింది. చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాల నుండి తాము ఏర్పరచుకున్న లక్ష్యాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణ కొరకై ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తగ్గించడానికి తమ వంతు కృషిగా మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి కేవలం 20 రూపాయలకే అందజేస్తూ పర్యావరణ సంరక్షణలో తమ వంతు పాత్రను పోషిస్తున్నారు. టోకెన్ తీసుకున్న ప్రతి సభ్యులకి మట్టి గణపతిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.

# మంత్రి వాకాటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో లిలిక్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరిలిలిని మంగళవారం నాడు బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డిలిలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోర్లం జిల్లా పరిషత్ హైస్కూల్‌కి క్రీడా పరికరాల కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి వద్ద విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి వాకాటి శ్రీహరి అన్నివిధాల క్రీడా పరికరాలు, సామాగ్రి సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే బోర్లంలో పశుసంవర్ధక శాఖ మినీ వెటర్నరీ సబ్‌సెంటర్ మంజూరు చేయాలని శ్రావణి దేవేందర్ రెడ్డి కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తానని గ్రామ ప్రజాప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మన్నే విటల్, పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులుబోర్లం మాజీ సదర్స్ దడిగేఅహ్మద్, షేక్ మహ బూబ్, బోర్లం కాంగ్రెస్ యూత్ నాయకులు గుజ్జరిరంజిత్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ**

పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశంతో బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మంగళవారం నాడు మట్టి గణపతి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వామి వివేకానంద యూత్ ,ఈకో క్లబ్ ల ఆధ్వర్యంలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు గణనాథులను తయారు చేశారు. ఉత్తమంగా గణేశులను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు సుద్దాం భూమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి గణపతి తయారుచేసి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. మట్టి గణపతులను పూజించడం శ్రేయస్కరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ శంకర్, హెచ్ఎం సాయిలు, మాజీ యూత్ అధ్యక్షుడు సీతాలేమోహన్, ఉపాధ్యాయులు నాగనాథ్, హనుమల్లు, వెంకటేశ్వర్ రెడ్డి, రామారావు, చందర్, శ్రీవాణి, ఇందిరా, ప్రియ, యూత్ సభ్యులు రాజు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో వంద పడకల ఆసుపత్రిని సందర్శించిన ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సత్యనారాయణపురం పంచాయితీ పరిధిలోని వడ్డేపల్లిగ్రామములో త్వరలో ప్రారంభం కానున్న 100పడకల ఆసుపత్రి ని మంగళవారం నాడు సందర్శించిన ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీచైర్మెన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబా. ఆయన వెంట మండల రెవిన్యూ అధికారి సాయిలు , నేమాని వీర్రాజు, వెల్లపూడి గోపాల్ ,నామాల సాయిబాబు, అబ్దుల్ బారి, కల్లాల గిరి, అబ్దుల్ కరీం, సయ్యద్ ఆహేమద్, నానీబాబు, గోపి, అబ్దుల్ గఫ్ఫార్, సరిచంద్, మల్లేష్, బాలు, నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.



# బాన్సువాడలోని గణేష్ మండపాల ఏర్పాట్లపై అధికారుల ఫోకస్..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

వినాయక ఉత్సవాలలో భాగంగా అందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ శర్మ మంగళవారం నాడు బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో పర్యటించారు. ముందుగా వినాయక నిమజ్జనం సంబంధించిన రూట్ మ్యాప్ ను పరిశీలించి, పట్టణంలోని కల్కి చెరువు వద్ద నిమజ్జనం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరగాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, ఫైర్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, డి.ఎస్.పి విట్టల్ రెడ్డి, సిఐ అశోక్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుతో పాటు సంబంధిత వివిధ శాఖల అధికారులు, తదితరులున్నారు.

# కొలువుదీరునున్న గణనాథులు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో వివిధ ప్రధాన సెంటర్లలో గణనాథులు పెద్ద ఎత్తున కొలువు తీరుతున్నారు. ఒకవైపు గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వటం వలన గణనాథుల సంఖ్య కూడా పెరుగుతున్నది. పోలీసుల అనుమతులు తీసుకొని భారీ సెట్టింగ్ లతో ,రంగురంగుల విద్యుత్ దీపాలతో గణనాథ మండపాలను అలంకరించుచున్నారు. కొంతమంది సొంతంగా గణనాథ విగ్రహాన్ని ఏర్పాటు చేయుచుండగా ,మరి కొంతమంది దాతల సహాయంతో భారీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు .ఆయా విగ్రహాల దగ్గర అన్నదాన కార్యక్రమానికి కూడా సమాయత్తమవుతున్నారు.ఒకవైపు భారీ వర్షాలు పడటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.నాగులవంచ బస్టాండ్ సెంటర్లో ఉన్న వినాయకుడి విగ్రహాన్ని బస్టాండ్ పరిసర ప్రాంత యూత్ వారు చక్కగా ఏర్పాటు చేశారు.



TIMES OF VARTHA (27-08-2025)1_times of varha main (13-2).qxd 8/27/2025 7:22 AM Page 8



# వినాయకునికి గరిక ఎందుకు పెడతారు?

**లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**

వినాయకునికి గరిక (దుర్వ) సమర్పించడం ఒక ముఖ్యమైన ఆచారం. దీనికి పౌరాణిక, ఆధ్యాత్మిక, ఔషధ కారణాలు ఉన్నాయి.

### పౌరాణిక కారణం

గణపతి వ్రత కథల ప్రకారం ఒకసారి అనలా సురుడు అనే అసురుడు గణపతిపై దాడి చేశాడు. అతని వేడి అగ్నిలా ఉండేది. ఆ వేడిని తగ్గించేందుకు ఋషులు గరికను సూచించారు. గరిక గడ్డిని గణపతికి సమర్పించగానే ఆయనకు శాంతి కలిగింది. అప్పటి నుండి గరిక వినాయకుడికి అత్యంత ప్రీతిపాత్రమైంది.

### ఆధ్యాత్మిక కారణం

గరిక గడ్డి మూడు రెమ్మలతో ఉంటుంది. ఇవి లిలిసత్యం, శాంతి, జ్ఞానంలిలి కు ప్రాతినిధ్యం వహిస్తాయి. దుర్వ గడ్డి నిరాడంబరత, విశ్వాసనీయతకు సూచిక. దీన్ని సమర్పించడం ద్వారా మన వినయం, స్వచ్ఛతను వ్యక్తం చేస్తాం.

### ఔషధ కారణం

గరిక గడ్డికి శీతల గుణం ఉంది. ఇది వేడిని తగ్గిస్తుంది. గణపతికి గరిక పెట్టడం ద్వారా ఆయనకు శాంతి లభిస్తుందని, ఆ శాంతి భక్తులకు ఆరోగ్యకరంగా మారుతుందని నమ్మకం.

### ఆచార పరంగా

గరిక లేకుండా వినాయక పూజ సంపూర్ణం కాదు. అందుకే 21, 108 లేదా 1008 గరికలతో గణపతిని పూజిస్తారు.





### వినాయకునికి గరిక సమర్పించే విధానం

మొదట పుష్పాలు, అక్షతలు సమర్పించిన తర్వాత గరిక అర్పించాలి,ప్రతి రెమ్మనూ సమర్పిస్తూ "ఓం గణేశాయ నమః" లేదా "ఓం గం గణపతయే నమః" అని జపించాలి. గణపతి విగ్రహం తలపై, తొండం, చెవులపై గరిక ఉంచాలి. తొండం కుడివైపు ఉంటే కుడి చెవికి, ఎడమ వైపుంటే ఎడమ చెవికి గరిక వేస్తారు. గరికను పూజకు ముందు రోజు లేదా పూజ రోజునే ఉదయం తెచ్చుకోవాలి. శుభ్రంగా కడిగి నీడలో ఆరబెట్టాలి. సాధారణంగా 21 గరికలతో పూజ పూర్తవుతుంది.

# రూ. 33 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేస్తాం

**మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన నేతన్న పొదుపు, బీమా పథకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చేనేత జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పి మహేష్ బి గితే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..నేత కార్మికులకు గడిచిన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు. రూ.33 కోట్లు చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టి మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు.వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామని అన్నారు. వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారుచేయాలని రూ.450 ఒక్కో చీరపై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరల చొప్పున పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. చేనేత పవర్‌లూమ్ కార్మికులను ఆదుకోవాలనే ఉద్దేశంతో సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. విద్యపై సిఎం ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి కెకె మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఆర్‌డిఓ వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్

## విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం...

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



బాలానగర్ డివిజన్, ప్రశాంత్ నగర్ ఐడిఎ, రాజీవ్ గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్ వంటి కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. ఈ సమస్యకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫారూఖీ చొరవతో సుమారు ₹2 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను సోమవారం ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలోని 33/11 కేవీ సబ్-స్టేషన్‌లో కొత్తగా 16 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. డీఈ బోయిన్పల్లి గోపాలరావు ఇచ్చిన సమాచారం మేరకు, ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వల్ల వేలాది మంది ప్రజలకు, వ్యాపార సంస్థలకు నిరంతరాయంగా, స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్ కార్యక్రమానికి ఎస్ఈ సికింద్రాబాద్- గోపయ్య, ఎస్ఈ స్కాడా సర్కిల్- దిలీప్‌కుమార్,బోయిన్ పల్లి డిఈ గోపాలరావు, ఏడిఈ రంగారెడ్డి సతీష్ బాబు, డీఈ లైన్లు, డీఈ ఎంఆర్టీ, ఏడీలు, ఐడీపీఎల్ ఏఈలు, ఇంజనీర్లు, సిబ్బంది హాజరయ్యారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడంలో ఈ అప్‌గ్రేడ్ ఒక కీలక అడుగు అని ఏఈ అక్బర్ పేర్కొన్నారు.

# 4454 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ పూర్తయింది. మొత్తం 4,454 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించబోతున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. 880 మంది స్కూల్ అసిస్టెంట్లకు గ్రేడ్ 2 గెజిటెడ్ హెడ్‌మాస్టర్లుగా పదోన్నతులు కల్పించింది. అందులో మల్టీజోన్ 1లో 490 మంది, మల్టీజోన్ 2లో 390 మంది పదోన్నతులు పొందారు. 3,574 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు ఇవ్వగా, 811 మందికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇచ్చింది. అదేవిధంగా 2,763 మంది ఎస్‌జిటిలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పాఠశాల విద్యాశాఖ పదోన్నతులు కల్పించింది. షెడ్యూల్ ప్రకారం సకాలంలో పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు 15 రోజులలోగా



పదోన్నతి పొందిన పోస్టులు చేరాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఖాళీల మేరకు కాలానుగుణంగా టీచర్ల అర్హతల మేరకు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అందుబాటులోకి రావడం కీలకంగా మారనుందని అన్నారు. ప్రస్తుతం విద్యాశాఖకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే మంత్రిగా ఉన్నారు. విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే తన లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలుమార్లు చెప్పారు. ఇతరులకు ఇస్తే శాఖను పట్టించుకుంటారో లేదో అనే సందేహంతో తన వద్దే ఉంచుకున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు లేకపోవడంతో పలు సమస్యలు నెలకొంటున్నాయి. ఈ క్రమంలో తాజాగా పదోన్నతులతో పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు అందుబాటులోకి రానున్నారు. ఉపాధ్యాయులకు షెడ్యూల్ ప్రకారం పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది

**శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం..**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**




కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్ బి రోడ్ నెంబర్ 2 బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం, వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విఫలం: జోగు రామన్న

రేవంత్ రెడ్డి ప్రవర్తన బాగోలేదు అని, ఎక్కడికి వెళ్లినా కాళేశ్వరం పాట పాడుతున్నారని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లి కెసిఆర్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు.కెసిఆర్ హయాంలో కట్టిన భవనాలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని, ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. దేవీ ప్రసాద్ మాట్లాడుతూ, కెసిఆర్‌ను తెలంగాణ తొలి సిఎంగా మాత్రమే తాము చూడడం లేదని, ఆయన గొప్ప ఉద్యమకారుడు అని పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చిన కెసిఆర్‌ను మానవ మృగమని సిఎం రేవంత్ రెడ్డి సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్‌పై వాడిన భాషను ఓ ఉద్యమకారుడిగా తాను ఖండిస్తున్నానని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వంటి విద్యా వేదికపై సిఎం పిచ్చి మాటలు మాట్లాడడం సరికాదని విమర్శించారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం..

**కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు, మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితమైన మట్టి విగ్రహాల పంపిణీకి గతంలో కేసీఆర్, ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చిందని ప్రతి డివిజన్‌కు కనీసం 1000నుండి 2000 వరకు మట్టి వినాయక విగ్రహాలు అందజేయడం ద్వారా ప్రజలలో పర్యావరణ అవగాహన పెంపొందించారని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మంచి సంప్రదాయాన్ని పూర్తిగా విస్మరించిందని స్వయానా ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి, రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం పరిపాలనా వైఫల్యం కారణంగా ఈసారి ప్రతి డివిజన్‌కు కేవలం 200 విగ్రహాలకే పరిమితం చేశారని ఇది ప్రజల ఆత్మీయ విశ్వాసాలను అవమానపరచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు పెద్ద దెబ్బతీసిందని ప్రజలకు లభించాల్సిన సౌకర్యాలను కత్తిరించడం పర్యావరణహిత కార్యక్రమాలను అణగదొక్కడం ప్రస్తుత ప్రభుత్వ తీరును బహిర్గతం చేస్తోందని రేవంత్ రెడ్డి, మాటలకే పరిమితమై ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజా ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజలు తప్పకుండా గమనిస్తున్నారని అన్నారు..

# అన్నదాత అరిగోస.. అడ్రస్ లేని సిఎం



హైదరాబాద్ : యూరియా స మస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్, బిజెపి ఎం పీలు విఫలమయ్యారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. యూరియా కాం గ్రెస్ ఎంపీలు తేలేరు బిజెపి ఎంపీలు అడగనే అడగరు అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ, బీహార్ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవ్వడంపై మండిపడ్డారు. రైతుల కష్టాలపై దృష్టి పెట్టకుండా, రాష్ట్ర సమస్యలను గాలికొదిలేసి జాతీ య రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అ న్నారు. ఈ విషయమై కెటిఆర్ ఎక్స్ వేదికగా వ రుస ట్వీట్లు చేశారు. రైతుబిడ్డలు ఇక్కడ, రాష్ట్ర సి ఎం, మంత్రులు ఎక్కడ..? అని ప్రశ్నించారు. స మస్యలు ఇక్కడ ఉంటే, సిఎం, మంత్రులు ఢిల్లీ, బీహార్‌లోనా అని నిలదీశారు. రైతులు యూ రియా కోసం తండ్లాడుతుంటే, ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడికి ఎగిరిపోతారా..? అంటూ సిఎం, మంత్రులను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. జాతీ య పార్టీలకు ఓట్లు, రాష్ట్ర ప్రజలకు పాట్లు అం టూ కెటిఆర్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖ రి, జాతీయ పార్టీల నిర్లక్ష్యంపై తెలంగాణ ప్రజ లు గమనిస్తున్నారు.. ప్రశ్నిస్తున్నారని హెచ్చరించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కెటిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సాదాబైనామాల రిజిస్ట్రేషన్‌కు పచ్చజెండా..

**2020 నాటి స్టే ఎత్తేసిన హైకోర్టు**

**భూభారతి చట్టంతో సర్కార్‌కు హక్కుంది**

**కొత్త చట్టం వచ్చినందున పాత జీవోకు కాలం చెల్లింది**

**కావాలంటే భూభారతిని సవాల్ చేసుకోవచ్చని పిటిషనర్‌కు సూచన**

**ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ ముగించిన న్యాయస్థానం**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో సాదాబైనామాల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమమైంది. సాదాబైనామాల రిజిస్ట్రేషన్లను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సాదాబైనామాల రిజిస్ట్రేషన్లను నిలిపివేస్తూ 2020లో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది. కొత్తగా భూభారతి చట్టం వచ్చిన నేపథ్యంలో సదరు చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం సాదాబైనామాలను రిజిస్ట్రేషన్ చేసే అధికారం ప్రభుత్వానికి దఖలు పడిందని న్యాయస్థానం స్పష్టం చేసింది. సాదాబైనామాల రిజిస్ట్రేషన్‌కు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం భూమిహక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాల చట్టం-1971 ప్రకారం 2020 అక్టోబరు 12న ఇచ్చిన జీవో 112కు కాలం చెల్లిందని తెలిపింది. సదరు జీవోను కొట్టేయాలన్న పిటిషనర్ విజ్ఞప్తికి సైతం కాలం చెల్లిపోయిందని వ్యాఖ్యానించింది. కావాలంటే తాజాగా భూభారతి చట్టాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేసుకోవచ్చని పేర్కొంది. ఈ మేరకు సాదాబైనామాల రిజిస్ట్రేషన్‌ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిల్ విచారణను ముగిస్తూ తుది ఉత్తర్వులు జారీచేసింది. సాదాబైనామాల రిజిస్ట్రేషన్‌కు అనుమతిస్తూ అప్పటి ప్రభుత్వం జారీచేసిన జీవోను కొట్టేయాలని నిర్మల్ జిల్లాకు చెందిన షిండే దేవిదాస్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఆ జీవోపై స్టే విధించింది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టం-2025ను అమల్లోకి తెచ్చింది. సాదాబైనామాలపై కొత్త చట్టంలో ప్రత్యేకంగా నిబంధనలు రూపొందించామని.. గతంలో ఇచ్చిన స్టే ఎత్తేయాలని, రిజిస్ట్రేషన్లకు అనుమతించాలని ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని, అందులోని సెక్షన్ 6 ప్రకారం సాదాబైనామాలను క్రమబద్ధీకరించే అధికారం సర్కారుకు ఉందని తెలిపారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది జె.ప్రభాకర్ వాదిస్తూ.. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులు చాలా తక్కువ అని, తమ దరఖాస్తులను అనుమతించరనే ఉద్దేశంతో దరఖాస్తు చేసుకోని చిన్న, సన్నకారు రైతులు చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. అనర్హుల దరఖాస్తులే ప్రస్తుతం అనుమతి పొందే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఏజీ వాదనతో ఏకీభవించింది. 2020 అక్టోబరు 12 నుంచి 2020 నవంబరు 11 వరకు వచ్చిన సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించవచ్చని తెలిపింది. గతంలో ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తేస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా అమల్లోకి వచ్చిన భూభారతి చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం ప్రభుత్వానికి అధికారం ఉందని తెలిపింది. 2014 జూన్ 2కు ముందు 12 ఏళ్లపాటు భూమి తమ అధీనంలో ఉందనేందుకు ఆధారాలు కలిగిన చిన్న, సన్నకారు రైతుల సాదాబైనామా దరఖాస్తులను క్రమబద్ధీకరించవచ్చని పేర్కొంది. ఈ తీర్పు నేపథ్యంలో 9 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం కలగనుంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999